# వడ్డెర్ల సంక్షేమం తెలుగుదేశం ప్రభుత్వానికి పట్టదా?

**– సిపియం**

**సోదరీ, సోదరులారా !**

రాష్ట్రంలో వడ్డెరలు సుమారు 22 లక్షల మంది వున్నారు. ఇందులో దారిద్ర్యరేఖకు దిగువున సుమారు 9 లక్షల మంది వున్నారు. వీరంతా రెక్కలు ముక్కలు చేసుకొని ఈ వృత్తులనే జీవనాధారముగా నమ్ముకొని బ్రతుకుచున్నారు. ఇప్పటికీ వడ్డెర్లలో ఎక్కుమంది క్రషర్, క్వారీలలో, ఇటుక బట్టీలనందు కట్టు బానిసలుగా పనిచేస్తున్నారు. శ్రమకు తగిన ప్రతిఫలం రావడంలేదు. ఉపాధిహామీ పథకం అర కొరగా వుంటుంది. యంత్రాల ప్రవేశంతో వృత్తుల ఉపాధి దెబ్బతిని వలస బాట పడుతున్నారు. ఏ ప్రాంతానికి పోయినా రక్షణలేకుండా వుంది. కాంట్రాక్టర్లు వీరి శ్రమను దోచుకుంటున్నారు. నిరంతరం వలసల కారణంగా వీరి పిల్లలు అన్ని రకాల చదువులకు దూరమవుతున్నారు. రాష్ట్రంలో నిరక్షరాస్యత ఈ వృత్తిదారుల్లో తక్కువ వుంది. ప్రమాదవశాత్తు మరణిస్తే ఎక్స్‌గ్రేషియా చెల్లించడంలేదు. కాంట్రాక్టర్ల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి జీవించాల్సిన పరిస్థితి ఏర్పడింది. విద్యా, వైద్యం వీరికి అందుబాటులో లేదు. వీరిలో ఇళ్ళు లేనివారే ఎక్కువమంది వున్నారు.వడ్డెర ఫెడరేషన్‌ను ప్రభుత్వం అనేక లక్ష్యాలతో ఏర్పాటు చేసినది. ఏ లక్ష్యాల కోసం వడ్డెర ఫెడరేషన్‌ను ఏర్పడిందో ఆ లక్ష్యాలను అమలుచేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైనది.

అభివృద్ధి కొరకు పనిచేస్తూన్నామని గొప్పగా చెప్పుతున్న ప్రభుత్వం 2015–2016 ఆర్థిక సంవత్సరమునకు గాను బడ్జెట్‌లో వడ్డెర్ల సంక్షేమానికి వడ్డెర ఫెడరేషన్ కు 10 కోట్లు రూపాయలు మాత్రమే కేటాయించినది. ఇప్పటి వరకు ఒక రూపాయి కూడా నిధులు విడుదల చేసి ఖర్చు పెట్టలేదు. గత సంవత్సరకాలముగా వడ్డెర ఫెడరేషన్‌కు అనుబంధంగా 2 వేల సొసైటీలు రిజిష్టరు చేసుకొని రుణాలు కోసం 30వేల కుటుంబాలు వారు ఎదురుచూస్తున్నారు. అంతేకాకుండా మరో 8 వేల కుటుంబాల వారు రాజీవ్ అభ్యుదయ పథకం క్రింద మరియు బి.సి. మార్జిన్ మనీ పథకం క్రింద వ్యక్తిగత రుణాల కోసం దరఖాస్తులు పెట్టుకొని సబ్సిడీ నిధులు ఇస్తారని ఎంతో ఆశతో ఎదురుచూస్తూ వున్నారు. కానీ ప్రభుత్వం ఆర్భాట ప్రచారం తప్ప ఆచరణ శూన్యంగా వుంది.

వడ్డెర వృత్తిదారులు చేస్తున్న పనులలో పెద్ద పెద్ద కాంట్రాక్టర్లు, అధునాతనమైన యంత్రాలు వచ్చినందువలన ఎక్కువ శాతం మంది వృత్తిని కోల్పోయి వీధిన పడ్తున్నారు. ప్రత్యామ్నాయ ఉపాధి దొరకడంలేదు. లేబర్ కాంట్రాక్టర్ల దగ్గర కూలీలుగా మారుతున్నారు. ప్రభుత్వం మారుతున్న పద్ధతులను బట్టి అధునాతనమైన యంత్రాలను 90% సబ్సిడీతో వడ్డెర వృత్తిదారులకు అందజేసి ఉపాధి కల్పిస్తూ ఆ కుటుంబాలను ఆదుకోవాలి. వడ్డెర్ల హక్కుల సాధన కొరకు ఆగష్టు 7,8,9 తేదీల్లో జరుగబోయే ప్రచార ఆందోళన కార్యక్రమాల్లోనూ, 14వ తేదీన జిల్లా, మండల కేంద్రాల్లో జరిగే ధర్నాలో పాల్గొనాలని సిపియం విజ్ఞప్తి చేస్తున్నది.

**<u>డిమాండ్లు</u>**

1. 2015–16 బడ్జెట్‌లో కేటాయించిన రూ.15కోట్లు వెంటనే విడుదల చేయాలి.
2. ప్రతి సొసైటీకి 15 లక్షల రుణం, 90 శాతం సబ్సిడీతో ఇవ్వాలి.
3. తెలుగుదేశం ప్రభుత్వం ప్రకటించిన విధంగా క్రషర్స్, జేసిబీలు కొనుగోలు చేసి వడ్డెర సొసైటీలకు సబ్సిడీతో ఇవ్వాలి.
3. ప్రమాదవశాత్తు మరణించిన వడ్డెర్ల కుటుంబాలకు రూ.5లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి.
4. వడ్డెరలకు ఇళ్ళ స్థలాలు యిచ్చి, పక్కాఇళ్ళు నిర్మించాలి.
5. ప్రతి జిల్లాలో వడ్డెర పిల్లలకు ఆశ్రమ పాఠశాలలను ఏర్పాటు చేయాలి.
7. వడ్డెరలకు జనాభా ప్రాతిపదికన రాష్ట్ర ఫెడరేషన్‌కు నిధులు కేటాయించాలి. వాటిని వారి సంక్షేమానికే ఖర్చుచేయాలి.
9. టెండర్ పనుల్లో వడ్డెర సొసైటీలకు 50 లక్షలు రూపాయలు వరకు ఇ.యం.డి. లేకుండా వర్క్స్‌కు అనుమతించాలి. పనుల్లో 15% వడ్డెర సొసైటీలకు కేటాయించి వారికి ఉపాధి చూపాలి.
11. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం మాదిరిగా వడ్డెర్ల రక్షణకు చట్టం తేవాలి.

అభివందనములతో..

తేది: 25.07.2015

**భారత కమ్యూనిస్టు పార్టీ ( మార్క్సిస్టు)**

**ఆంధ్రప్రదేశ్ కమిటీ**